




హైదరాబాద్ వార్త

స్తంభించిన జనజీవనం జలమయమైన రోడ్లు

# నగరాన్ని ముంచెత్తిన వాన

## ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన ✦ మరో మూడు రోజులు భారీ వర్షాలే



**గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు :** నగరంలో ఎడతెరిపిలేకుండా ముసురు కురుస్తోంది. వర్షానికి నగరవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం నుంచి నగరంలో చాలా చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ఆఫీసులు, స్కూళ్లకు పోయే వాళ్లు అవస్థలు పడ్డారు. వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో నరకయాతన పడ్డారు. రోడ్లపై ఓవైపు వర్షం, మరోవైపు ట్రాఫిక్‌తో రెండు మూడు కిలోమీటర్ల ప్రయాణానికి గంట సమయం పడుతోందని వాహనదారులు పేర్కొన్నారు. నగరంలో ప్రధాన రోడ్లు లింగంపల్లి నుంచి ఖైరతాబాద్, సికింద్రాద్ నుంచి హైటెక్ సిటీ వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సికింద్రాబాద్ నుంచి కోఠి వరకు ఫుల్ ట్రాఫిక్ ఉంది. కేపిహెచ్‌పి, జేఎన్టీయూ నుంచి హైటెక్‌సిటీ రోడ్డుపై 5కి.మీ మేర ఫుల్ ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఉదయం 8 గంటలకు ఆఫీసులకు బయల్దేరిన వాళ్లు ట్రాఫిక్ కారణంగా 11 దాటినా ఆఫీసులకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది.సికింద్రాబాద్, బేగంపేట్, హిమాయత్‌నగర్, అంబర్‌పేట, ఫీవర్ హాస్పిటల్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

హైదరాబాద్, జులై 18 ప్రభాతవార్త : నగరంలో ఎడతెరిపిలేకుండా ముసురు కురుస్తోంది.రాగల మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మంగళవారం ఉదయం నుంచి నగరవ్యాప్తంగా వర్షం కురుస్తోంది.దీంతో నగరంలోని పలుచోట్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది.మ్యాన్‌హోల్ పొంగిపొర్లి మురుగు నీటితో కలిసి దుర్వాసన రావడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్లు చెరువుల్లా మారిపోయాయి. వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా జీహెచ్‌ఎంసి సిబ్బంది తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. రోడ్ల మీద వర్షపు నీళ్ల నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతుంటూ జీహెచ్‌ఎంసి సిబ్బంది ఏమాత్రం పట్టించుకోలేదని పలువురు పేర్కొంటున్నారు. వాన కొనసాగుతూనే ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్రంగా ఇబ్బంది ఎదురైంది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకున్నారు. ఇటీవల అడపదడప వార్షినికే రోడ్లు బాగా దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి.



**మరో మూడు రోజులు భారీ వర్షాలే..**

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మరో మూడు రోజుల పాటు పలుచోట్ల తేలికపాటు నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే గురువారం, శుక్రవారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షంతో పాటు పలుప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వానలు కురుస్తాయని వెల్లడించింది. ప్రజలు చెట్ల కింద ఉండొద్దని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. వాయవ్య బంగాళాఖాతంలో మరొక ఆవర్తన ద్రోణి ఏర్పడే చాన్స్ ఉందని ప్రకటించింది. అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్‌లో వర్షాలు పడ్డాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.



ఏడేళ్లలో 3వేలకు పైగా పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలు ఉన్నట్లు బల్దియా గుర్తించింది. ఇందులో 500లకిపైగా కూలిపోయే స్థితిలో ఉండగా అధికారులు వాటిని కూల్చివేశారు. గతేడాది 620 ఈఏడాదిలో 318 పురాతన భవనాలు గుర్తించారు. నోటీసులు జారీ చేసి, అవసరమైన సూచనలు చేస్తామని అధికారులు చెబుతున్నారు. మరమ్మతులు సరిపోతాయనుకుంటే యజమానికి సూచించడంతోపాటు మరమ్మత్తులు చేయకపోతే కూల్చివేత నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని పేర్కొంటున్నారు. వర్షాలు పడి ప్రమాదాల బారిన పడకముందే స్వచ్ఛందంగా స్పందించి యజమానులు వారికి వారే చర్యలు తీసుకుంటే మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

# పురాతన భవనాలపై ఫోకస్

- వానాకాలం నేపథ్యంలో అధికారుల చర్యలు
- కొద్దిరోజుల నుంచి కొనసాగుతున్న సర్వే
- 300లకుపైగా భవనాలు ఉన్నట్లు గుర్తింపు
- యజమానులకు ఇప్పటికే నోటీసులు
- ప్రమాదకరంగా ఉంటే కూల్చివేత



హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త: వానాకాలం ప్రారంభం కావడంతో నగరంలోని పురాతన భవనాలపై జీహెచ్‌ఎంసి అధికారులు దృష్టి సారించారు. ఇందుకు సంబంధించిన అధికారులు సర్వే చేస్తున్నారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, కూల్చివేయడం, మరమ్మత్తులు, సీజ్ చేసే వంటి పనులను చేపట్టారు. గత నెలలో మొదలైన సర్వే ఇప్పటివరకు 300లకుపైగా పురాతన శిథిల భవనాలను గుర్తించింది. గుర్తించిన వాటిలో కొన్నింటిని మరమ్మతులు అవసరం కాగా మరికొన్నింటిని కూల్చాల్సిందేనని అధికారులు తేల్చిచెబుతున్నారు. నోటీసులు ఇచ్చిన వారిలో 232 మంది స్పందించారని మిగతావారు స్పందించలేదని అధికారులు తెలిపారు. ఇప్పటికే 20 భవనాలను కూల్చివేశామని మిగతావారిపై చర్యలు అధికారులు సిద్ధమవుతున్నారు. గతేడాది గ్రేటర్ వ్యాప్తంగా 620 పురాతన భవనాలను గుర్తించి నోటీసులు జారీ చేసి 231 భవనాలను కూల్చివేశారు. మిగతా వాటికి మరమ్ముతులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఎల్‌బినగర్ జోన్లలో పురాతన భవనాల సర్వే పూర్తయింది. ఖైతరాబాద్, చార్మినార్, సికింద్రాబాద్ జోన్లలో మరో 10రోజుల్లో పూర్తి కానుంది. మరోవైపు గతేడాది నోటీసులు అందుకున్న వారి ఇండ్లు ఇంకా అలాగే ఉంటే కూల్చివేతకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభం కాగా ముందు ముందు మరింత వర్షాలు కురవనున్నాయి. అంతలోపు పురాతన భవనాలపై ఫోకస్ పెట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

**ఫిర్యాదు చేయొచ్చు..** వానాకాలం పూర్తయ్యేలోగా అధికారులు పురాతన భవనాలను గుర్తిస్తూనే ఉంటారు. శిథిలమైన వాటి గుర్తింపు ప్రాథమికంగా పూర్తిచేసి ఓ వైపు చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న భవనాలపై జనం కూడా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని చెబుతున్నారు. 040-21111111 నంబర్‌తోపాటు వార్డు ఆఫీసుల్లో నేరుగా కంప్లయిట్ ఇవ్వవచ్చునని అధికారులు సూచిస్తున్నారు.

## కూకట్‌పల్లిలో బాలుడిపై వీధి కుక్కల దాడి

**చంప దవడ భాగాల్లో తీవ్ర గాయాలు**



గాయపడ్డ బాలుడు మయాంక్

కెపిహెచ్‌బి కాలనీ, జులై 18, ప్రభాతవార్త : స్నేహితులతో కలిసి ఇంటి ముందు ఆడుకుంటున్న 9ఏళ్ళ బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన కూకట్‌పల్లిలో చోటు చేసుకుంది. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని దయార్‌గూడ ప్రాంతానికి చెందిన జ్యోతి కుమారుడు (9) స్థానికంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. కాగా మయాంక్ అతని స్నేహితులతో కలిసి సోమవారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఇంటి ముందు ఆడుకుంటున్నారు. ఇంతలో దారిలో వెళ్తున్న నాలుగు కుక్కలు ఒక్కసారిగా స్నేహితులపై దాడి చేశాయి. దీంతో ముగ్గురు స్నేహితులు పరిగెత్తిపోయారు. మయాంక్ ఒక్కడే చిక్కడంతో కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. కుక్కల దాడిని స్థానికంగా ఉన్నవారు గమనించి వెంటనే కుక్కలను తరిమికొట్టారు. అప్పటికే కుక్కలు మయాంక్‌పై దాడి చేసి చెంప దవడ భాగాలను తీవ్రంగా గాయపరిచాయి. దీంతో స్థానికులు కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడిన మయాంక్‌ను నారాయణగూడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దయార్‌గూడ పరిసర ప్రాంతాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని పలుమార్లు జిహెచ్‌ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## కూల్‌డ్రింక్ డబ్బులు అడిగితే దుకాణంపై దాడి



దాడి చేసిన నలుగురు నిందితులు

సంజీవరెడ్డి నగర్, జులై 18, ప్రభాతవార్త : మత్తులో జోగుతోన్న నలుగురు యువకులు వీరంగం సృష్టించారు. ఎస్.ఆర్. నగర్‌లో నలుగురు యువకులు పీకలదాకా తాగి కిరాణ దుకాణం యజమానిని దుర్భాషలాడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాకీ ఫిలిమ్స్, మహ్మద్ మాజ్ ఖాన్, మహ్మద్ అర్బాజ్, మహ్మద్ తైమూర్ అనే నలుగురు సోమవారం రాత్రి ఫుల్‌గా తాగారు. అనంతరం ఎస్.ఆర్. నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూనగర్‌లో ఓ కిరాణా దుకాణానికి వెళ్ళి, కూల్ డ్రింక్ తీసుకున్నారు. షాపు యజమాని కూల్‌డ్రింక్ డబ్బులు అడిగింది. దీంతో రెచ్చిపోయిన యువకులు దుకాణం యజమానిని తీవ్రంగా కొట్టారు. బండబూతులు తిట్టారు. ఈ మేరకు బాధితురాలు పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేసింది. పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా మంగళవారం నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చారు. కోర్టు నలుగురికి 18 రోజుల జైలు శిక్ష విధించింది.


**అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : శ్రీగణేష్**

కంటోన్మెంట్, జూలై 18 ప్రభాతవార్త: అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం రాత్రి బోయిన్‌పల్లి 1,6 వార్డుల లోని పలు ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన పలహార బండి ఊరేగింపు వేడుకల్లో శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రూ.100 కోట్లతో 300 పడకల ఏర్పాటు

- త్వరలో అందుబాటులోకి గాంధీ ఆస్పత్రి ఎంసీహెచ్ భవనం
- మాతాశిశు సంరక్షణ కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
- క్యాన్సర్, డయాలసిస్, గుండె సంబంధిత రోగాలతో వచ్చిన వారికి అందుబాటులోకి మెరుగైన వైద్యం

**త్వరలోనే ఎంసీహెచ్ భవనం ప్రారంభిస్తాం : గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు**



సూపర్ స్పెషాలిటి మదర్ అండ్ చైల్డ్ హెల్త్‌సెంటర్ భవనాన్ని త్వరలోనే ప్రారంభించనున్నాము. మదర్ అండ్ చైల్డ్‌కు సంబంధించిన అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందజేస్తాము. అత్యధునిక మెడికల్ ఎక్యూప్‌మెంట్ సిద్ధంగా ఉంది. ఈ ఎంసీహెచ్ అందుబాటులోకి వస్తే మాతశిశు మరణాల సంఖ్యను పూర్తిస్థాయిలో కాకాపోయినా దాదాపుగా తగ్గించవచ్చు.

సికింద్రాబాద్, జూలై 18 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిర్మించతలపెట్టిన సూపర్ స్పెషాలిటి మదర్ ఆండ్ చైల్డ్ కేర్‌సెంటర్స్ (ఎంసీహెచ్)లో భాగంగా సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో ప్రాంగణంలో నిర్మాణ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. పలు రకాల వ్యాధులతో డెలివరికి వెళ్లిన మాతలు, శిశువులు ఎక్కువ సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు. ఎంసీహెచ్ సెంటర్ ప్రారంభం అయితే మాతాశిశువులకు అత్భుతమైన, ఎంతో మెరుగైన అత్యాధునిక వైద్యసేవలు అందడం జరుగుతుంది. దీంతో మాతశిశు మారణాల సంఖ్య దాదాపుగా తగ్గిపోతుంది. గుండే జబ్బులు, క్యాన్సర్, కిడ్నీ, బీపీ, షుగర్, డయాలసిస్ జరిపించుకుంటున్న గర్భిణీలు కూడా ఎంతో సేఫ్‌గా డెలివరి చేసుకొని ఇంటికి వెళ్ళే పరిస్థితి వస్తుందని వైద్యులు చెబుతున్నారు.

**వంద కోట్లతో అత్యాధునిక వసతులతో నూతన భవనం**

రూ. 100 కోట్లతో ఎనిమిది అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఇది ప్రారంభం అయితే జనరల్ మెడిసిన్, కార్డియో, న్యూరాలజీ, ఎంఐసీయూ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో, మాడ్యులర్ లేబర్ రూమ్స్ లాంటివి అందుబాటులోకి వస్తాయి. ఈ సెంటర్ సెంటర్ ఆఫ్ ఎక్సిలెన్స్‌గా, సూపర్‌స్పెషాలిటీ ఎంసీహెచ్ బ్లాక్‌గా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులలో అందుతున్న వైద్యం కంటే సూపర్ స్పెషల్ వైద్యం గాంధీఆస్పత్రితో ఇప్పటికే అందుతోంది. కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, న్యూరాలజీ, ఎండోక్రైనాలజీ, ఫల్మనాలజీ లాంటి ప్రత్యేక వైద్య సేవలు అందుతున్నాయి. సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో ప్రతినెల దాదాపు 7వందల డెలివారీలు అయితే అందులో దాదాపుగా మూడవ భాగం రిఫరల్ కేసులు ఉంటున్నాయి. కార్డీయాక్, లివర్, షుగర్, బీపీ, న్యూరాలజికల్ సమస్యల లాంటి కాంప్లికేట్ అయిన డెలివరీలు సికింద్రాబాద్ గాంధీఆస్పత్రికి వస్తుంటాయి. ఎంసీహెచ్ బ్లాక్ వల్ల ఇలాంటి కేసులకు ఖచ్చితంగా మేలు జరుగుతుంది. ఎంతో మెరుగైన వైద్య సేవలు అందుతాయి. డెలివరి కేసుల్లో సమ్యలను దాదాపుగా తగ్గించే అవకాశం ఉంటుంది.

**ఎంసీహెచ్ బ్లాక్‌లో..** ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణం వల్ల గర్భిణిల సమస్యలు దాదాపుగా పరిష్కారం అయినట్లుగా భావించవచ్చు. గతంలో డెలివరికి వచ్చిన మహిళలను అవసరమైన పరీక్షలు జరిపించడం కోసం డయాగ్నస్టిక్ వార్డుకు తరలించాల్సి ఉంటుంది. ముఖ్యంగా డయాలసిస్ చేయాల్సిన మహిళను ప్రత్యేకంగా డయాలసిస్ కేంద్రానికి తీసుకువెళ్లాల్సి ఉంటుంది. అలా కాకుండా పోర్టబుల్ డయాలసిస్ ఎక్విప్‌మెంట్‌లు ఏర్పాటు ఉంటుంది, రోగి ఉన్న బెడ్‌వద్దనే ఇలాంటి ప్రత్యేక మైన ఏర్పాటు చేసుకోవచ్చు. అన్నిరకాల కూడా బెడ్‌వద్దనే అందించే సౌకర్యం ఉంటుంది. మెటర్నల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లాంటి కేర్ యూనిట్స్ అన్నిరకాల వేమర్జెన్సి కేర్ తీసుకోడానికి అవకాశం ఉంటుంది. ఇక్కడే 8 ఆపరేష్ థియేటర్‌లు ఉన్నాయి.

**5ఫ్లోర్‌లో ఇన్‌ఫర్టిలిటీ సెంటర్..** ఒక మాతశిశు ఇక్కడి ఎలాంటి కండిషన్‌లో వచ్చినా ఎంతో అత్భుతమైన, ప్రత్యేకమైన వైద్య సేవలు అందించి క్షేమంగా ఇంటికి వంపే విధంగా ఇక్కడ వైద్యసేవలు అందనున్నాయి. టిఫాస్కాన్ ఇంతకు ముందు బయటి డయాగ్నిస్టిక్ సెంటర్‌లలో జరిపించేవారు. ఇప్పుడు మూడు టిఫాస్కాన్‌లు ఉన్నాయి. తల్లిగర్భంలో ఉండ గానే సమస్యలను గుర్తించి సరిచేసే అవకాశం ఉంటుంది. అలాగే సేఫ్‌డెలివరి చేసేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా కిడ్నీ సమస్యలతో ఉన్నవారికి, డెలివరికి ముందునుంచే డయాలసిస్ చేయించుకుంటున్న గర్భిణిలు ఉంటారు ఆలాంటి వారికి కూడా సేఫ్ డెఇలివరి సాధ్యమవుతుంది. వీటితో పాటు గుండే సమస్యలు ఉన్న మహిళల్లో డెలివరి కష్టసాధ్యంగా మారుతుంది. అలాంటి వారికి కూడా సేఫ్ డెలివరి తేలికవుతుంది. ఇతర అనేక సమస్యలు, క్యాన్సర్ లాంటివి ఉన్నా సేఫ్ డెలివరి జరిపి ఇంటికి పంపించేందుకు ఎంసీహెచ్ సెంటర్ ఎంతో తోడ్పడుతుంది. ఎంతో ప్రమాదకరమైన పరిస్థితిలో కూడా మరణాల సంఖ్యను దాదాపు పూర్తిస్థాయిలో తగ్గించే విధంగా సెంటర్ సిద్దమవుతోంది.


**8 అంతస్థుల భవనంలో ఎన్ని బెడ్స్, ఎన్ని ఐసీయూలు**

ఎంసీహెచ్ సెంటర్‌లో ముందుగా వైద్యులు రెండు వందల బెడ్స్‌తో ఏర్పాటు చేయాలని భావించినప్పటికి దాదాపు 3 వందల బెడ్స్‌కు పైగా ఏర్పాటు జరిగే అవకాశం ఉంది. ఇందులో 3 వందల బెడ్స్‌పై ఉన్న రోగిని ఎక్కడికి కదల్చకుండా అన్నిరకాల ప్రత్యేకమైన డయాగ్నస్టిక్ పరీక్షలు, వైద్య సేవలు అందించే ఏర్పాట్లు కూడా ఉంటాయి. వైద్యం అందించడంలో పలు బ్లాకులకు తిప్పకుండా ఉన్నబెడ్ వద్దనే అన్నిరకాల సేవలు అందచేస్తారు. ఐసోలేషన్ రూమ్‌లు, ఎల్‌డీఆర్ (లేబర్ డెలివరి రికవరి) రూమ్‌లు ఉంటాయి. ఇప్పుడు గాంధీఆస్పత్రిలో మహిళలకు అందిస్తున్న వైద్య సేవల్లో పోల్చితే మరో రెండువంతుల వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది.

**ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్‌టేషన్..** కిడ్నీ, మోకాలి మార్పిడి జరిపించుకోవడం దాదాపుగా 15 లక్షల నుంచి 20 లక్షలు ఖర్చు అవుతుంది. అలాంటి సేవలు గాంధీ ఆస్పత్రిలో ఉచితంఆ అందజేస్తున్నారు. అలాగే క్యాథ్‌లాగ్‌లో స్టెంట్, ఆంజియోగ్రామ్, ఓపెన్ హార్ట్ సర్జరీలు, బైపాస్‌లు ఉచితంగా చేస్తున్నారు.

## నిమ్స్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న 9వ నిజాం రౌనక్ యార్‌ఖాన్

హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త: నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్ హాస్పిటల్) ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేసిన బోనాల వేడుకల్లో ఆసఫ్‌జాహీ రాజవంశం 9వ నిజాం రౌనక్ యార్‌ఖాన్, సినీనటుడు తర్వాల్ సుమన్‌తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు ప్రత్యేక పూజల్లో పాల్గొనగా నిర్వాహాకులు వారిద్దరినీ ఘనంగా సత్కరించారు. బోనాల నిర్వా హాకులు పద్మ మాట్లాడుతూ నిరుపేదల కొరకు ఆసుపత్రిని అందించిన నిజాం కుటుంబానికి చెందిన పెద్దలు సందర్శిం చడం తమకెంతో గర్వకారణం అన్నారు. కాగా నిమ్స్ వ్యవస్థాపకుడు 7వ నిజాం 1951లో నిజాం అర్థోపెడిక్ హాస్పిటల్ (ప్రస్తుత నిమ్స్)నిర్మాణాన్ని ప్రారంభించడమే కాకుండా కేవలం రూ.1 నెల అద్దెకు 99ఏళ్ల లీజుకు ప్రభుత్వానికి ఇచ్చాడు.



వేడుకల్లో పాల్గొన్న యార్‌ఖాన్, సినీహీరో తల్వార్ సుమన్

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వచ్చే ఆగస్టు 10న నిరసన

**ఎన్.ఎఫ్. ఆర్. జాతీయప్రధాన కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నేత మర్రి రాఘవయ్య తదితరులు

అడ్డగుట్ట,జూలై 18 ప్రభాతవార్త: భారత రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, అందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకు ఆగస్టు 10వ తేదీన న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద మహా ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఎన్.ఎఫ్. ఆర్. జాతీయప్రధాన కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని ఎంప్లాయిస్ సంఘ్ సెంట్రల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాఘవయ్య మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైల్వేతో పాటు కొన్ని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. ఔవుట్ సోర్సింగ్,ప్రైవేట్ కాంట్రాక్ట్ పేరుతో రైల్వేలోని కొన్ని విభాగాలను చిన్నా బిన్నాం చేస్తుందన్నారు. రైల్వే వ్యస్థను బలోపేతం చేసేందుకు కేంద్రం చిన్నచూపు చూస్తుందన్నారు. రైల్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రైల్వే బోర్డు విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 10వ తేదీన న్యూ ఢిల్లీలో చేపట్టనున్న నిరసన ప్రదర్శనకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ్ అధ్యక్షులు ప్రభాకర్ ఆండ్రూస్, అధికార ప్రతినిధి ఎం. భరణి భానుప్రసాద్, నారాయణ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరు బాటిళ్ల కోసం జరిగిన ఘర్షణ

# యువకుని హత్య



హతుడు సాయి వరప్రసాద్

సరూర్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త: పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం కోసం పరీక్షలు రాసిన ఓ యువకుడు మద్యం వివాదంలో హత్యకు గురయ్యారు. ఆదివారం బోనాల పండుగ రోజు అర్ధరాత్రి సమయంలో బీరు బాటిళ్ళ కోసం కొందరు యువకులు గొడవ పడగా అందులో ఓ యువకుడు కత్తితో దాడి చేయగా సదరు యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఈ హత్యోదంతం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. మీర్‌పేట్ సర్వోదయనగర్ కాలనీలో నివాసం ఉంటున్న భువనగిరి జిల్లా జనగాంకు చెందిన ప్లంబర్ పని చేసే కృష్ణ, పాఠశాలలో ఆయాగా పనిచేసే నాగమణి దంపతుల పెద్ద కుమారుడు సాయి వరప్రసాద్ (22) గతేడాది డిగ్రీ పూర్తి చేసి ఇటీవల పోలీసు ఉద్యోగం కోసం పరీక్ష రాసి పాస్ కూడా అయ్యాడు. అయితే ఆదివారం రోజు తన స్నేహితుడైన సాయి యాదవ్ (23)తో కలిసి అర్ధరాత్రి సమయంలో బీరు బాటిళ్ళు కొనుక్కొని జిల్లెలగూడ స్వాగత్ గ్రాండ్ చౌరస్తా నుండి వెళ్తున్నాడు. అదే సమయంలో చౌరస్తాలో ఉన్న మీర్‌పేట్‌కు చెందిన నితీష్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, మనోహర్, కిరణ్ తదితర యువకులు వారిని గమనించి అడ్డగించారు. తమకు బీరు బాటిళ్లు కావాలని ఒత్తిడి చేయడంతో గొడవ మొదలైంది. ఈ క్రమంలో నితీష్‌గౌడ్ కత్తితో వరప్రసాద్‌పై దాడి చేయగా తీవ్ర రక్తస్రావమై గాయపడ్డాడు. దీంతో అపస్మారక స్థితిలో వెళ్తున్న వరప్రసాద్‌ను గమనించిన స్నేహితులు హుటాహుటిన మంద మల్లమ్మ చౌరస్తాలోని ఆర్‌కె ఆసుపత్రికి తరలించగా అక్కడి సిబ్బంది ఆక్సిజన్ లేదని చికిత్స చేయడానికి నిరాకరించారు. దీంతో వరప్రసాద్‌ను పిసల్‌బండ చౌరస్తా సమీపంలోని ఒవైసీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు.

**జిల్లెలగూడలో ఉద్రిక్తత..**

**కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ధర్నా**

సాయివరప్రసాద్ హత్య జిల్లెలగూడలో ఉద్రిక్తతకు దారి తీసింది. హత్యకు కోపోద్రిక్తులైన కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు వర ప్రసాద్ మృత దేహంతో సంఘటన జరిగిన స్వాగత్ గ్రాండ్ చౌరస్తా రోడ్డులో మంగళవారం బైఠాయించి ఆందోళన చేశారు. నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో స్థానికంగా ఆందోళనకర పరిస్థితులు తలెత్తాయి. సకాలంలో వైద్యం చేయని ఆర్‌కె ఆసుపత్రి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చివరకు మంత్రి, స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫోన్‌లో మాట్లాడి హామీనిచ్చిన తర్వాత వారు ధర్నాను విరమించారు. కాగా మంగళవారం రాత్రి సర్వోదయనగర్‌కు వచ్చిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయితే సాయివరప్రసాద్‌ను హత్య చేసిన నిందితులను పోలీసులు అదుపులో ఉన్నట్లు తెలిసింది. కేసు దర్యాప్తులో ఉంది.

## దేవాలయాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ



ఆలయ కమిటీ సభ్యులకు చెక్కులను అందజేస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, జులై 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా బోనాల పండగను అంగరంగ వైభంగా జరుపుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 90దేవాలయాలకు గాను మంజూరైన ఇరవై ఐదు లక్షల ఎనభై వేల రూపాయలు మంజూరైన నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకున్నామని, అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నానని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలలో బోనాల జాతర వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకోవాలనే ఉద్ధేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతీ గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశామని తెలిపారు. బోనాలు వైభంగా జరుపుకునేలా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇబ్రహీం, మోజేష్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కార్మికుల సమగ్రాభివృద్ధికి కృషి : మంత్రి మల్లారెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో కార్మికుల సమగ్రాభివృద్ధికి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సి.మల్లారెడ్డి అన్నారు. ఆ దిశలో ముందుకు సాగుతోందన్నారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ కనీస వేతనాల సలహామండలి చైర్మన్ పి.నారాయణ సన్మాన సభ రాష్ట్ర కనీసవేతన సలహామండలి సభ్యులు బి.శివశంకర్, కె.శివశంకర్‌రెడ్డి, ఎం.నర్సింహా, నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్, చేవేళ్ళ ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, యాదయ్య, కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్, అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్, జాయింట్ కమిషనర్ చంద్రశేఖరం, చేవేళ్ళ ఎంపిపి రమణారెడ్డి, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, ఉపాధ్యక్షుడు వేముల మారయ్య, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, బిఆర్‌టియు నేతలు రమణారెడ్డి, శివశంకర్, ప్రభాకర్, మాధవరెడ్డి, జయరాజు, కిరణ్, సంతోష, నరహరిరెడ్డి, మాధవ్, ప్రముఖ వ్యాపారవేత్త యనమల రాజు, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ చతుర్వేది, డిప్యూటీ కమిషనర్ శ్యామ్‌సుందర్ జాజు పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపుతో సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే మాధవరం



పర్వత్‌నగర్‌లో సిసిరోడ్లు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, జూలై 18, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటి కపుడు నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల కాలనీలలో రూ.1కోటి,15లక్షల వ్యయంతో విడిసిసి పనులకు స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. జనప్రియ నగర్ పర్వత్‌నగర్ తులసీనగర్ గాయత్రినగర్ కాలనీలలో శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఇప్పటికే వందకోట్ల నిధులు కేటాయించి రోడ్లు, డ్రైనేజి, ఇండోర్ స్టేడియంలు, సెటిల్ కోర్టులు, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటి హాల్‌ల నిర్మాణం, వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఈప్రాంతం ఏవిధంగా ఉందో ప్రజలకు తెలుసు అనీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో కళ్ళముందు కనిపిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్, ఏఇరంజిత్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, నాగుల సత్యం, జాహేద్ షరీఫ్, కొండల్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, టిఆర్ఎస్ రాజు, రోనంకి జగన్నాధం, సి.బ్రహ్మ, రాము యాదవ్, జితేందర్, యోగిరాజు స్వామి, మహిళా అద్యక్షురాలు పార్వతమ్మ, లక్ష్మీ, సత్యమ్మ, వెంకటమ్మ, రేవతి, చిట్టెమ్మ పాల్గొన్నారు.

## జూనియర్ ఆర్టిస్టులపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

యూసుఫ్‌గూడ, జూలై 18, ప్రభాతవార్త : అద్దెకు తీసుకున్న సఫారీ దుస్తులు ఇచ్చేందుకు వెళ్ళిన జూనియర్ ఆర్టిస్టులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోనాల పండుగను పురస్కరించుకుని యూసుఫ్‌గూడలోని మహ్మద్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక నాయకుడు నవీన్ యాదవ్ విందు ఏర్పాటు చేశాడు. విందుకు వచ్చిన వారిని ఆహ్వానించేందుకు ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నియంత్రించేందుకు 25 మంది జూనియన్ ఆర్టిస్ట్‌లను నియమించుకున్నారు. వీరందరూ సఫారీ డ్రెస్‌లు వేసుకుని రావాలని చెప్పడంతో శ్రీకృష్ణా నగర్‌లోని డ్రెస్‌లు అద్దెకిచ్చే షాపులో రేవంత్ అనే జూనియర్ ఆర్టిస్ట్‌తో పాటు మరో 24మంది డ్రెస్‌లు తీసుకున్నారు. ఆదివారం రాత్రి వీటిని తిరిగి ఇచ్చేందుకు వెళ్ళగా ఆ షాపు మూసింది. షాపు తెరిచేదాకా అక్కడే ఉండాలని నిర్ణయించుకున్న వీరంతా మాట్లాడు కుంటుండంపై అంతస్థులో ఉన్న కొందరు యువకులు ఎందుకు న్యూసెన్స్ చేస్తున్నారంటూ వీరిని ప్రశ్నించారు. తాము దుస్తులు ఇచ్చి వెళ్దామని వచ్చామని అల్లరి చేయడం లేదని చెప్పగా పై నుంచి వచ్చిన ఆరుగురు యువకులు వారిపై దాడి చేయడమే కాకుండా తరిమి కొట్టారు. దీంతో వారందరూ అక్కడి నుంచి పారిపోయారు. వీరిని నియమించిన ఏజెంట్ కార్తిక్ అక్కడికి చేరుకుని షాపు తెరిచి ఉందని, దుస్తులు ఇవ్వాల్సిందిగా చెప్పడంతో రేవంత్‌తో పాటు మరో ఇద్దరు అర్ధరాత్రి మళ్లీ షాప్ వద్దకు వచ్చారు. మళ్ళీ ఎందుకు వచ్చారంటూ పై నుంచి వచ్చిన అయిదుగురు వ్యక్తులు వారిని షాపులోకి తీసుకెళ్లి చితకబాదారు. వీరినుంచి తప్పించుకున్న బాధితులు అర్ధరాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూబ్లిహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అన్ని పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 18 ప్రభాతవార్త : ప్రభుత్వం అన్ని పండుగలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా మ ంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం తరుపున 56 దేవాలయాల కమిటి ప్రతినిధులకు ఆయన 16 లక్షల రూపాయల చెకు ్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పండుగలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి,రాజేంద్రనగర్,అత్తాపూర్ డివిజన్లకు చెందిన పలు దేవాలయాల కమిటి ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, జులై 18 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 13మంది లబ్దిదారులకు రూ,5.81లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిది అన్నారు. పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి



బోయిన్‌పల్లిలో బోనాల వేడుకల్లో పూజలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్,జూలై 18 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్,కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆషాడమాస బోనాల ఉత ్సవాలను పురస్కరించుకొని ఎసోమవారం రాత్రి బోయిన్‌పల్లి, చిన్నతోకట్ట, సంజీవయ్య నగర్ కాలనీ, సీతారామ్ పూర్, నందమూరి నగర్‌లలో నిర్వహించిన పలహార బండి, తొట్టెల ఊరేగింపు వేడుకల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సేవలు అమోగం

**తేలుకుంట సతీష్**



ఆశా వర్కర్లకు దుప్పట్లు, టిఫిన్ బాక్స్‌కిట్లను అందజేస్తున్న తేలుకుంట సతీష్ గుప్త తదితరులు

అడ్డగుట్ట, జూలై 18 ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆశా వర్కర్ల సేవలు అమోగమని 5వ కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త తెలిపారు. రౌండ్ టేబుల్ సేవా సంస్థ చైర్మన్‌గా అదర్స్ నియమితులైన సందర్భంగా మంగళవారం తేలుకుంట సతీష్ గుప్త అదర్స్‌ను ఘనంగా సత్కరించి 5వ వార్డులో పనిచేస్తున్న 18 మంది ఆశా వర్కర్లకు ఉచితంగా దుప్పట్లు, మిల్టన్ టిఫిన్ బాక్ ్సలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు వినిత్,సురేశ్, దండు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న ఏఎన్ఎంల భర్తీ కోసం నోటిఫికేషన్



ప్రసంగిస్తున్న బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్

చిక్కడపల్లి, జూలై 18 ప్రభాతవార్త: సెకండ్ ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ అనుబంధ బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సెకెండ్ ఏఎన్ఎం అసోసియేషన్(బిఆర్‌టియు అనుబంధం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాంబాబుయాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎంల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇస్తామని గతంలో రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు హామీ ఇచ్చారని, ఇదే విషయంలో మంత్రిని కలిసి మరోసారి విన్నవించడం జరిగిందన్నారు.

## నాచారం వార్డు కార్యాలయం నిర్మాణం పనులు ప్రారంభం

**కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్**



అధికారులతో మాట్లాడుతున్న స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జులై 18 ప్రభాతవార్త: త్వరలో రూ. 78లక్షల వ్యయంతో నాచారం వార్డు కార్యాలయం నిర్మాణం పనులు ప్రారంభించనున్నట్లు కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు వార్డు కార్యాలయ నిర్మాణం విధివిదానాల గురించి మంగళవారం చర్చించేందుకు అధికారులు, కాంట్రాక్టర్‌లో కలిసి ఘటనా స్థలానికి కార్పోరేటర్ చేరుకున్నారు. వారితో మాట్లాడి పలు సూచనలు చేశారు. కార్యాలయం గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లకు నిధులు మంజూరు అయ్యాయని ఆపైన మరో రెండు ఫ్లోర్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తామని అందులో లిఫ్ట్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. నిర్మాణానికి అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫర్మార్‌ను తొలగించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ లింగారావు, వర్క్ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, టౌన్‌ప్లానింగ్ ఏసిపీ శ్రీధర్ ప్రసాద్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి, కట్టబుచ్చన్న గౌడ్, శ్రీరాం సత్యనారాయణ, లడ్డు, శివ, గడ్డం శ్రీను, రఫిక్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**



లాలాపేట్‌లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, జులై 18 ప్రభాతవార్త: వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా జీహెచ్ఎంసీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మంగళవారం మాట్లాడుతూ వర్షాలకు రోడ్ల గుంతలు పడి వర్షపు నీరు నిలిచిపోయి పాదాచారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందు కు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం పూర్తి అయ్యేంత వర కు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఫిర్యాదులు అందినవెంటనే సమస్యాత్మక ప్రాంతాల్లో మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ సిబ్బందితో పనులు చేయించుకోవాలని సూచించారు.

## ఘనంగా అమర వీరుల బంధు మిత్రుల సంఘం ఆవిర్భావ దినోత్సవం



అమరుల స్థూపం వద్ద బంధు మిత్రులు

అల్వాల్, జూలై 18 ప్రభాతవార్త: అమర వీరుల బంధు మిత్రుల సంఘం 21వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. అల్వాల్ సుభాష్‌నగర్‌లోని అమరుల స్థూపం వద్ద జరిగిన ఉత్సవానికి అమరుల కుటుంబ సభ్యులు తరలివచ్చారు. అమరుల కు ఘనంగా నివాళులర్పించిన వారు తమ బిడ్డల త్యాగాలు వృదా పోవని తెలిపారు. ప్రజలు కోసం ప్రాణ త్యాగం చేసిన వారి కీర్తి మరుగున పడదని పేర్కొన్నారు. మంచి సమాజ స్థాపన కోసం సర్వశక్తులు దార పోసి పని చేశారని చెప్పారు. మార్పు కోసం ప్రాణాలు బలి పెట్టడం తప్పదన్నారు. అక్రమ కేసులకు రాజ్య హింసకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. విప్లవ ఉద్యమ నాయకుడు సుదర్శన్ ఇటీవల గుండె పోటుతో మరణించిన నేపథ్యం లో ఆయన కుటుంబ సభ్యులు అమరుల

## ఉచితంగా నోట్‌బుక్‌లు, పుస్తకాలు పంపిణి



విద్యార్థులకు నోట్ బుక్‌లను అందచేస్తున్న టిఎన్‌జిఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేన్

అఫ్జల్‌గంజ్,జూలై 18 ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం, అద్యక్షు లు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ఆద్వర్యం లో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్‌లు, పుస్తకాలను పంపిణి చేశారు. చేతుల మీదు గా నాంపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన బాల,బాలికలకు నోట్‌బుక్ లు, పుస్తకాలను పంపిణి చేశారు.ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల పేరుమీద నిర్వహిస్తున్న సేవా సంస్థ ద్వారా నిత్యం ఏదో సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషదాయకమన్నారు.ప్రజలను ఆదుకోవడానికి అనేక కార్యక్రమాలు చేపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ కార్యదర్శి విక్రమ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్, నరేష్,ఖాలేద్, శ్రీధర్,శంకర్, వైదిక్‌శాస్త్రిలతోపాటు నాలుగవ తరగతి సంఘం సహా అధ్యక్షులు ఎం.ఎ.ముజీబ్, రామిరెడ్డి,సుధాకర్, కృష్ణ, ఉస్మాన్‌అలీ, రామకృష్ణారెడ్డి,సయిదా షానాజ్ పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు చోరీ చేస్తున్న ముగ్గురు అరెస్టు

సైబరాబాద్ ప్రతినిధి, జూలై 18 ప్రభాతవార్త : ఇళ్ల ముందు పార్కు చేసి ఉంచిన ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్న ముగ్గురు నిందితులను మాదాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... యూసుఫ్‌గూడకు చెందిన మహ్మద్ యూసుఫ్(21), మరో ఇద్దరు మైనర్లతో కలిసి సులభంగా డబ్బు సంపాదించడం కోసం ద్విచక్రవాహనాలు చోరీ చేయసాగారు. మాదాపూర్‌లోని చందానాయక్ తండా, కాకతీయ హిల్స్, కావూరిహిల్స్‌లలో ఇళ్ల ముందు పార్కు చేసి ఉంచిన ద్విచక్రవాహనాలను చోరీ చేశారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మాదాపూర్ పోలీసులు బోరబండకు చెందిన ముగ్గురు నిందితులు అనుమానస్పదంగా సంచరిస్తూ పట్టుబడ్డారు. విచారణలో మాదాపూర్‌లో ద్విచక్రవాహనాలను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిలో మహ్మద్ యూసుఫ్‌తో పాటు మిగిలిన ఇద్దరు మైనర్లని పోలీసులు తెలిపారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన మాదాపూర్ పోలీసులు వీరి వద్ద నుంచి రెండు యాక్టివా వాహనాలు, ఓ హోండా గ్లామర్, కెటిఎం బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**సుల్తాన్‌బజార్ ఎసిపి బాలగంగిరెడ్డి**



బేగంబజార్,జూలై 18ప్రభాతవార్త:శాంతి భద్రతలను కాపాడేందుకు గాను పోలీసులకు ప్రజలు సహకరించాలని సుల్తాన్ బజార్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్(ఎసిపి)ఎ.బాలగంగిరెడ్డి కోరారు. సుల్తాన్ బజార్ ఎసిపిగా కొనసాగిన దేవేందర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో సుల్తాన్ బజార్‌సబ్ డివిజన్ సహాయ కమీషనర్‌గా ఎ.బాలగంగిరెడ్డి నియమితులై పదవి భాధ్యతలు చేపట్టారు.1998 సంవత్సరంలో ఎస్ఐగా పోలీసు శాఖలో చేరిన గంగిరెడ్డి వరంగల్ జిల్లా లింగాల,ఘన్‌పూర్,కోదాడటౌన్,నగరంలోని లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్‌లల్లో విధులను నిర్వహించారు.2010 సంవత్సరంలో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది నల్గొండ జిల్లాలోని రామన్నపేట,నాంపల్లి, నగరంలోని అంబర్‌పేట, చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లల్లో ఇన్‌స్పెక్టర్‌గా విధులను నిర్వహించి అనంతరం స్పెషల్‌బ్రాంచ్‌లో పనిచేశారు.ప్రస్తుతం సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగుతూ ఇటీవల ఎసిపిగా పదోన్నతి పొందారు. సుల్తాన్ బజార్ అసిస్టెంట్ కమీషనర్‌గా భాద్యతలు చేపట్టిన ఎ.బాలగంగిరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు.అంతేకాకుండా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా వదిలే ప్రస్తేకే లేదన్నారు.

## వైభవంగా ఫలహార బండి ఊరేగింపు

చాంద్రాయణగుట్ట, జూలై 18 ప్రభాతవార్త: ఆషాడమాసం బోనాల ఉత్సవాలను పురష్కరించుకొని సోమవారం రాత్రి ఫలక్‌నుమా పోచమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షులు, టిపిసిసి కార్యనిర్వహణ కార్యదర్శి పర్వతాల రాజేందర్ ఆధ్వర్యంలో పలహార బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. డబ్బుదరువులు, పోతరాజుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జంగమ్మెట్ బంగారు మైసమ్మ దేవాలయం నుండి ఊరేగింపుగా ఫలక్‌నుమా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమటీ ప్రతినిధులు మణిశంకర్, సాయి ఉదయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అష్టాదళ పాదప్మరాధన పవిత్రోత్సవము



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చాంద్రాయణగుట్ట, జూలై 18 ప్రభాతవార్త : హరిబౌలి శ్రీ అక్కన్నమాదన్న మహంకాళి మందిరంలో మంగళవారం అష్టదళ పాదపద్మారాధన పవిత్రోత్సవము పూజా కార్యక్రమంలో ఆలయ పూజారీ గోపాల్ మహరాజ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఏ.సతీష్ కుమార్, ఎస్.పి.క్రాంతి కుమార్, మహేష్, సాయినాథ్, రామ్‌సింగ్, తనీష్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కారించాలి

**కేంద్ర మంత్రికి అంబేద్కర్ యువజన సంఘం విజ్ఞప్తి**

సైఫాబాద్, జూలై 19 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కారించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖల మంత్రికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం ప్రతినిధి బృందం హైదరాబాద్ నగరంలో కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేను కలిసి వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా సంఘం సలహాదారు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ కో-ఆర్డినేటర్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్‌కు మార్ తదితరులు మాట్లాడారు.

## కొత్తగా 120 బిసి గురుకులాలు మంజూరు చేయాలి

**బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, వేముల రామకృష్ణ,

హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త: బిసిగురుకుల పాఠశాలల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి బిసివిద్యార్థికి సీటు ఇవ్వాలని.బిసి గురుకుల పాఠశాలలో చేరడానికి విద్యార్థులు లక్షల్లో వస్తున్నారని అందుకు గానూ కొత్తగా 120 గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లో 5,6,7.8 తరగగులకు అదనపు సెక్షన్లు ప్రారంభించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి గురుకుల పాఠశాలల్లో సీట్లు లభించక విద్యార్థులు ఆఫీసులు చుట్టూ తిరుగుతున్నారని వారికి చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. ప్రస్తుతం బిసి గురుకుల పాఠశాల అడ్మిషన్లకు లక్షలాది దరఖాస్తులు రాగా కేవలం 8వేల మందికి సీట్లు ఇచ్చారన్నారు. దీంతో 2లక్షలకు పైగా విద్యార్థులు సీట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని రోజు వందలాది మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అడ్మిషన్లు కావాలని తెలుగు సంక్షేమభవన్ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యార్థికి చదువు కునేందుకు సీట్లు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఇటీవల ఎస్ఎస్‌సి ఫలితాల్లో బిసి గురుకులాల్లో 98.7శాతం ఫలితాలు రావడంతో ఎక్కువ డిమాండ్ పెరిగిందన్నారు. కావున ఇప్పటికే ఉన్నటువంటి గురుకులాల్లో అదనపు సెక్షన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నీల వెంకటేష్, సి.రాజేందర్, నర్సింహ్మాగౌడ్, మోదిరామ్ దేవ్, భాస్కర్ ప్రజాపతి, భాషయ్య, రవి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గల్బవీధిలో వైభవంగా బోనాల జాతర



బోనాల జాతర ఉత్సవాలలో పాల్గొన్న భక్తులు

చార్మినార్,జూలై 18 ప్రభాతవార్త : పాతబస్తీ పురానాపూల్ గల్బవీధిలోని శ్రీ కార్కానా మైసమ్మ దేవాలయంలో వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్, ఉత్సవాలు నిర్వాహకులు ఎం.విష్ణు గౌడ్, ఎం.సాయి కిరణ్ గౌడ్,మందిరం కమిటి అధ్యక్షులు ఎం.గణేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## హుస్సేన్‌సాగర్‌లో ఉత్సాహంగా మాన్‌సూన్ రెగట్టా పోటీలు



వర్షంలోనూ ఉత్సాంగా పోటీపడుతున్న సెయిలర్లు

హైదరాబాద్, జూలై 18,ప్రభాతవార్త: వైఏఐ మాన్‌సూన్‌రెగట్టా పోటీలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. వర్షంలోనూ సెయిలర్లు పోటీపడ్డారు. ఉదయం వర్షం ఎక్కువగా ఉండటంతో రేస్ ఆఫీసర్ శ్రీకాంత్ చతుర్వేది గంటకుపైగా వాయిదా వేశారు. ఈఆతర్వాత అండర్ 19 ఇంటర్నేషనల్ 420 మిక్స్‌డ్ క్లాస్, నేషనల్ ర్యాంకింగ్ అండర్ 15ఫ్లీట్ ఆఫ్ అప్టిమిస్ట్‌లకోసం 3రేసులను పూర్తి చేశారు. ఈరెండు ఫ్లీట్లలో భోపాల్ జట్లు అలలను శాసించాయి. ఐరాజ్ సెంధవ్‌తో కూడిన ఆనన్సీ రాయ్ బృందం ,ఏకలవ్య బాథమ్‌లు అత్యుత్తమ ప్రతిభకు అగ్రస్థానంలో నిలిచారు. బాలికలల్లో స్థానిక అమ్మాయి దీక్షిత కొమరవెల్లి టాప్ 8 ఫినిషింగ్‌లతో చార్టులో అనరగస్థానంలో నిలిచింది. ఆమె దగ్గరగా భోపాల్‌కు చెందిన సాగున్ ఝూ ,తమిళనాడుకు చెందిన శ్రేయ కృష్ణ తర్వాతి స్థానాల్లో నిలిచారు. 420 మిక్స్‌డ్ క్లాస్‌లో చాలా ప్రమాదాలు జరిగాయి. కొంతమంది సెయిలర్లు 7కంటే ఎక్కువ సార్లు పడిపోయారు. అయినప్పటికీ వాతావరణాన్ని ధైర్యంగా ఎదుర్కొని ధైర్యంగా పోరాడి రేసులను ముగించారు. ఆతిథ్య క్లబ్ దియాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (వైసిహెచ్) ఆలర్ట్ సేఫ్టీ టీమ్‌లు ఆపదలో ఉన్న పడవలకు సహాయం చేయడంలో సురక్షితమైన రేసింగ్ పరిస్థితులను నిర్ధారించడంలో బిజీగా గడిపారు. టాప్‌సీడ్ ధరణి లావేటి ఇప్పుడు ఓవరల్‌గా రెండవ స్థానంలో నిలిచింది. నేవీ బాయ్ స్పోర్ట్స్ స్కూల్ గోవాకు చెందిన వడ్ల మల్లేష్ తన బృందంతో కలిసి మిక్స్‌డ్ క్లాస్‌లో తిరిగి అగ్రస్థానానికి చేరుకోవడానికి నేడు కొన్ని మంచి ముగింపు సాధించాల్సి ఉంది.

## వర్షపు నీటి వల్ల తలెత్తే ఇబ్బందులను దూరం చేయండి : కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జులై 18, ప్రభాతవార్త : వర్షాకాలంలో తలెత్తే వర్షపు నీటి సమస్య నుండి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిన్నటి నుండి కురుస్తున్న వర్షం కారణంగా రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీటిని గమనించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులను ఆదేశించి వర్షపు నీటిని వెంటనే క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వర్షపు నీరు ఎక్కడ నిలిచిన వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచిం చారు. అలాగే వర్షాకాలం కారణంగా డివిజన్ ప్రజలందరు వారి ఇండ్లను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని అనారోగ్యాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, సాయిగౌడ్, పద్మయ్య,రాజన్న, రవికుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న నాంపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు

మెహిదీపట్నం, జులై 18, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహ జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాంపల్లి నియోజకవర్గ నాయకులతో గుడిమల్కాపూర్‌లోని ఎస్‌బిఐ కమ్యూనిటీ హాల్‌లో టిఫిన్ బైఠక్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో గౌతమ్‌రావుతో పాటు జాతీయ ఎస్సీ కమీషన్ మాజీ సభ్యులు రాములు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నేడు రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకంలోనూ కేంద్ర ప్రభుత్వ నిధుల వాటా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేస్తుంటే గొప్పలు మాత్రం రాష్ట్రం ప్రభుత్వం చెప్పుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గ నాయకులు రాహుల్‌చంద్ర, దేవర వంశీ, నామ యాదగిరి నేత, పవన్‌కుమార్, అనీల్, జనార్ధన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరినీ అమ్మ వారు చల్లంగా చూడాలి



తొట్టెల ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న శ్రీగణేష్

బేగంపేట జులై 18,ప్రభాతవార్త : ప్రజలందరినీ అమ్మ వారు చల్లంగా చూడాలని,కంటోన్మెంట్ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ నాయకులు,శ్రీగణేష్ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీగణేష్ అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఆషాడ బోనాల జాతర లో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గం రసూల్‌పురా పరిధిలోని ఆలయాల వద్ద తొట్టెల ఊరేగింపు, ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో ఆయా దేవాలయాల,కమిటీలు,ఫలహారం బండ్లు,తొట్టెల ఊరేగింపు నిర్వహకుల పిలుపు మేరకు శ్రీగణేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ఆషాడ మాస బోనాల జాతరంటేనే తెలంగాణా లోని ప్రతి గల్లీల్లో అత్యంత వైభవంగా నిర్వహించుకునే జాతరన్నారు.



రంగారెడ్డినగర్ డివిజన్‌లో నిర్వహించిన ఫలవారం బండి ఊరేగింపు కార్యక్రమంలో యువనేస్తం ఫౌండేషన్‌వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి.విశాల్‌గౌడ్ ముఖ్య అతిథి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల కీలకం: మంత్రి తలసాని



అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

బేగంపేట జులై 18,ప్రభాతవార్త: శాంతి భద్రతల పర్యవేక్షణ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైం దని పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని పోలీస్ అధికారులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం తన అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కోటి 50లక్షల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు. 100 మంది పోలీసులు చేయగల పని ఒక్క సీసీ కెమెరా చేస్తుందని అన్నారు. దేశంలోనే అత్యధిక కెమెరాలను ఏర్పాటు చేసిన నగరంగా హైదరాబాద్ కు గుర్తింపు ఉందని, నగరంలోనే అత్యధిక సీసీ కెమెరాలను సనత్‌నగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, ఐటీ విభాగానికి చెందిన ఎసిపి ఛాంద్‌భాషా, ఇన్స్‌పెక్టర్ విశాల్, నార్త్‌జోన్ డీసీపీ చందనాదీప్తి, ఏసీపీలు పృథ్వీధర రావు, రమేష్, మోహన్‌కుమార్, విజయ్‌పాల్‌రెడ్డి, గాంధీనగర్, సనత్‌నగర్, ఎస్‌హెచ్‌ఓలు మోహన్‌రావు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

పేట్ బషీరాబాద్, జూలై 18 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం బీజేపి రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం, మౌళిక వసతులను పరిశీలించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు సరిగా లేవని, ఒకే తరగతి గదిలో వంద మందికి ఒకేసారి భోదన చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరుగుదొడ్లు, ఆట స్థలం కూడా లేదని,మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, నాయకులు నటరాజ్‌గౌడ్, జయశంకర్ గౌడ్, నర్సింగరావు, శ్రీధర్ వర్మ, మురళీకృష్ణ, అలవే లు, అరుణ్, మనీష్, వీరబాబు, సందీప్, ప్రవీణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌ఎఫ్ సంస్థతో వీఎన్‌ఆర్‌వీజేఐఈటీ కళాశాల ఒప్పందం

నిజాంపేట్,జూలై18 ప్రభాతవార్త: ఆటోమోటివ్ రంగంలో అగ్రగామి సంస్థ జెడ్‌ఎఫ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌తో వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల మంగళవారం ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డా. సి.డి.నాయుడు, జెడ్‌ఎఫ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జంబునాథన్ కృష్ణస్వామి మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా ఇరు వర్గాలు లాభపడతాయని, జెడ్‌ఎఫ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో నూతనంగా ఉద్యోగంలో చేరిన అభ్యర్థులకు, ఉపాధ్యాయులకు ఆధునిక సాంకేతికతో కూడిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 45 రోజుల పాటు కొనసాగే శిక్షణలో ఆటోమోటివ్ రంగంలో చోటు చేసుకున్న మార్పులు,ఆధునిక పరిజ్ఞానంపై నిపుణులు వివరంగా బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌ఎఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు పావని, నరేంద్రకుమార్, కళాశాల డైరెక్టర్ డా. బి.చెన్నకేశవరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎస్.ప్రణవానంద తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్‌లో ఘనంగా తొట్టెల ఊరేగింపు



అమ్మవారి తొట్టెల ఊరేగింపులో మాజీ మేయర్ బండకార్తికచంద్రారెడ్డి

తార్నాక, జులై 18 ప్రభాతవార్త: లాలాపేట్‌లో జైమాతాది ఫ్రైండ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల ఊరేగింపు ఫలహారం బండి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భాజా భజంత్రీల నడుమ పోతరాజుల వీరంగంకు యువకులు ఎంతో ఉత్సాహంగా డాన్సులు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండకార్తిక చంద్రారెడ్డి, బండచంద్రారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లడ్డు ముదిరాజ్, శివ ముదిరాజ్, స్థానిక బీజేపీ నాయకులు వీరన్న, సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృకి ప్రతీక బోనాల ఉత్సవం



ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, జూలై 18, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవమని పలువురు రాజకీయ ప్రతినిధులు అన్నారు. సోమవారం రాత్రి బోనాల ముగింపు వేడుకలలో భాగంగా ముషీరాబాద్‌లో ఫలహార బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా తెల్లవార్లూ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి స్పీకర్ పద్మారావు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, టీడీపీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ముషీరాబాద్ కార్పొరేటర్ ఎం.సుప్రియా నవీన్‌గౌడ్, బీఆర్‌ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్, యువనేత ముఠా జైసింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముషీరాబాద్‌కు చెందిన తలారి శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫలహారపు బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు ఎడ్ల హరిబాబు యాదవ్, టి.సోమన్, సునిల్, తలసాని స్కైలాబ్, రోహిత్, టీడీపీ ముషీరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్‌కుమార్, నరేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఊరేగింపులో కట్టప్ప వేషధారణలో ప్రదర్శన, కోలాటం, కేరళ డప్పు వాయిద్యాలు, నృత్యాలు అందరినీ విశేషంగా ఆకర్షించాయి.

## నిరుద్యోగ యువతను మోసం చేసిన బిజెపి: ఆమ్ ఆద్మీ పార్టీ



యువజన విభాగం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

సైఫాబాద్, జులై 18 ప్రభాతవార్త: విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతిగా 9వేలు చెల్లిస్తామని బిజెపి ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. మంగళవారం ఆప్ కార్యాలయంలో యువజన విభాగం రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఓట్లు రాబట్టుకోవడం కోసం బిజెపి మతాన్ని, జాతీయవాదాన్ని వాడుకుంటూ యువతను తప్పు తోవ పట్టిస్తున్నదని విమర్శించారు. దేశంలో యువత ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగమని నాణ్యత, సామర్థ్యం, ఉత్సహం, పనిపట్ల అభిరుచి ఉన్న యువతకు ఉపాధి లభించడం లేదని ఆరోపించారు. అనంతరం ఆప్ యువజన విభాగం నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షుడిగా సర్దార్‌రణధీర్‌సింగ్‌రానా, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా విజయ్ మల్లంగి, ఉపాధ్యక్షులుగా బాబాలాల్ వవర్, పి.శ్రీనివాస్, శానోజ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆకుల సంతోస్, కార్యదర్శిగా ఎండి జానీ, సంయుక్త కార్యదర్శులుగా కుట్టి అశోక్, అరుకుల బాబు, ఎండి శజ్, కోశాధికారిగా ఎండి అషేరుద్దీన్, అధికార ప్రతినిధిగా కె.అక్షయ్‌రెడ్డిలను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.



బోయిన్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న ట్రాఫిక్ అడిషనల్ డిసిపి రంగారావ్, ఏసీపీ శంకర్ రాజు, జంపనప్రతాప్, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

## బోయిన్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ప్రారంభం

కంటోన్మెంట్,జూలై 18 ప్రభాతవార్త: ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు వీధి వ్యాపారులను వేధింపులకు గురి చేయకూడదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన బోయిన్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్‌ఎస్ ఇన్‌ఛార్జి,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మా యాదవ్‌లు పాల్గొని పోలీస్ శాఖ చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి తక్షణమే న్యాయవాదులకు క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

ధర్నాచౌక్, జూలై 18, ప్రభాతవార్త: న్యాయవాదులు, ప్లీడర్లు చెట్టుకింద గొడుగులు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తక్షణమే న్యాయవాదులకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ న్యాయవాదులు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మన్ తన్నీరు శ్రీరంగరావుపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలంగాణ న్యాయవాదులుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక పెయింటర్ టీపీసీసీకి అధ్యక్షులు అవ్వగా లేనిది ఒక న్యాయవాది ఛైర్మన్ అయితే తప్పా అని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసులో న్యాయవాదులే వాదిస్తున్నారనే విషయం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముగిసిన మారేడ్‌పల్లి బోనాల ఉత్సవాలు

అడ్డగుట్ట, జూలై 18 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ప్రసిద్ధిగాంచిన మారేడ్‌పల్లి శ్రీ మైసమ్మ దేవాలయంలో రెండు రోజుల పాటు జరిగిన బోనాలు, పలహార బండ్ల ఊరేగింపు వేడుకలు ఘనంగా ముగిశాయి. ఆలయ నిర్వాహకులు సి.క్రిష్ణ యాదవ్ (గొల్లకిట్టు),తిరుమల్ వంశీల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలు, పలహారం బండి ఊరేగింపు వేడుకలకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వివిధ రకాల కళా బృందాల చేత నిర్వహించిన వేడుకలు ఘనంగా ముగిశాయి. సోమవారం రాత్రి జరిగిన పలహార బండి ఊరేగింపులో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి,ప్రభుత్వ రంగ ఛైర్మన్‌లు మన్నె క్రిషాంక్, గజ్జల నాగేశ్, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లో ఎగ్జిబిషన్ వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడిస్తున్న నిర్వాహక మహిళా ప్రతినిధులు

## కార్పొరేషన్ ఛైర్మన్‌పై కార్పొరేటర్ ఫిర్యాదు



బోనాల్లో జవహర్ నగర్‌లో తనపై అనుచిత వ్యాఖ్యం చేశారంటూ రావుల శ్రీధర్‌రెడ్డి మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ దేదిప్యరావు

యూసుఫ్‌గూడ, జూలై 18, ప్రభాతవార్త : బోనాల నేపథ్యంలో ఈనెల 16న వెంగళరావు నగర్‌లోని జవహర్‌నగర్ అమ్మవారి దేవాలయానికి వచ్చిన విద్యా సంక్షేమం మౌళిక సదుపాయాల సంస్థ ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, మహిళా కార్పొరేటర్ అని కూడా చూడకుండా తనని దూషించారంటూ వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదిప్యరావు మధురానగర్‌లోని పోలీసులకు ఫిర్యాదు చేశారు. జవహర్‌నగర్ అమ్మవారి దేవాలయానికి వచ్చిన శ్రీధర్‌రెడ్డి తనకు సమాచారం ఇచ్చి ఉంటే ఏర్పాట్లు చేసేదాన్ని కదా అంటూ ప్రశ్నించినందుకు మహిళా కార్పొరేటర్ అనీ కూడా చూడకుండా ఇష్టానుసారంగా మాట్లాడారని ఆఫ్ట్రాల్ కార్పొరేటర్‌వి అని నాతో మాట్లాడే అర్హత మీకు లేదు నీపై హైకమాండ్ దగ్గర ఫిర్యాదు చేస్తానంటూ బెదిరించారని పేర్కొన్నారు. గతంలోకూడా ఇలాగే బెదిరించాలని కార్పొరేటర్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

## పండగలతోనే మన సంస్కృతి భావి తరాలకు తెలుస్తుంది

**మేయర్ మహేందర్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారికి తొట్టెలను సమర్పించేందుకు వెళ్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, ప్రజలు

నార్సింగి, జూలై 18 ప్రభాతవార్త : పండగల వల్లనే మన సంస్కృతి, సాంప్రదాయాలు భావి తరాలకు తెలుస్తుందని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ గ్రామంలో ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలంతా అందంగా ముస్తాబు చేసిన బోనాలను తలపై పెట్టుకొని వెళ్లి అమ్మవారికి ముడుపులు చెల్లించారు. శివసత్తుల పూనకాలు, పోతు రాజుల నృత్యాలతో భక్తులను అలరించారు. భక్తులు భారీ తొట్టెలలను సమర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ మహేందర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండగకు ఉన్నంత క్రేజ్ ఇతర పండుగలకు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భూపాల్‌గౌడ్, పుర ప్రముఖులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద నీరు రోడ్లపై నిలువకుండా చర్యలు తీసుకున్నాము

**బండ్లగూడ జాగీర్ కమిషనర్ శరత్‌చంద్ర**



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో వరద నీటిని రోడ్లపై నిలువకుండా దారి మళ్లిస్తున్న కమీషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, జూలై 18 ప్రభాతవార్త : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు రోడ్లపై నిలువ కుండా ఉండేందుకు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో పకడ్బంధీ చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్, ఇతర సిబ్బందితో కలిసి కార్పొరేషన్ పరిధిలోని 12,13,14.వార్డుల పరిధిలో కమీషనర్ నడుచుకుంటూ తిరిగారు. ఎక్కడ వరద నీరు రోడ్లపైగాని, రోడ్డు పక్కన గాని నిలువ ఉంటే వెంటనే ఆ నీటిని పక్కనే ఉన్న భూగర్భ డ్రైనేజి మ్యాన్‌హోల్స్‌లోకి వెళ్లేలా సిబ్బందితో పని చేయించారు. అలాగే మహిళలను కలిసి తడి,పొడి చెత్తలను వేరు చేసి ఆటోల్లో వేయాలని అవగాహన కల్పించారు. కమీషనర్ పనితీరు పట్ల కాలనీలు, బస్తీలలోని ప్రజలు సంతోషంను వ్యక్తం చేస్తున్నారు. వర్షంను లెక్క చేయకుండా సరైన సమయంలో బస్తీల్లో తిరిగి సిబ్బందితో పని చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ నా పనే ప్రజలు కష్టాలను దూరం చేయడమని తెలిపారు. వర్షాలు పడి వరద నీరు నిలువ ఉంటే వాహనదారులు కిందపడే ప్రమాదం ఉంటుందని, ఈ సమయంలోనే పని చేస్తే ప్రజలను ప్రమాదం నుంచి రక్షించనట్లవుతుందన్నారు. వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో నీరు, చెత్త ఇళ్లు, ఇంటి పరిసరాలలో నిలువ ఉండకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు.

## నా భూమిని కాజేసేందుకు మైనంపల్లి కుట్ర

**నన్ను హతమార్చేందుకు మైనంపల్లి అనుచరుల ప్రయత్నాలు: ముక్కెర తిరుపతిరెడ్డి**

**కిడ్నాప్‌కు గురైన ఐదు రోజులకు డీసీపీ కార్యాలయంలో ప్రత్యక్షం**



పేట్‌బషీరాబాద్, జూలై18 ప్రభాతవార్త: కిడ్నాప్‌కు గురైన బీజేపి నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి మంగళవారం పేట్‌బషీరాబాద్ డీసీపీ కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యక్షమయ్యాడు. మేడ్చల్ డీసీపీ గోనె సందీప్‌రావు,ఏసీపీ రామలింగరాజుకు తనను బెదిరించి కిడ్నాప్‌కు ప్రయత్నించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, అతని అనుచరులపై కుటుంబ సభ్యులతో కలిసితిరుపతిరెడ్డి ఫిర్యాదు చేశాడు. అనంతరం తిరుపతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తన భూమిని అక్రమంగా లాక్కునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, పలుమార్లు ఫోన్ చేసి బెదిరించడమే కాకుండా తన అనుచరులతో హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ఐదు రోజుల క్రితం అల్వాల్ ఎంఆర్‌ఓ కార్యాలయం వద్ద మైనంపల్లి అనుచరులు తనను వెంబడించి కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని,వారికి చిక్కకుండా ఆటోలో ఘట్‌కేసర్‌కు వెళ్ళి అక్కడి నుంచి విజయవాడ,విశాఖపట్నం చేరుకున్నానన్నారు. తనను హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మైనంపల్లి హన్మంతరావుపై అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, విజయవాడ నుంచి హైకోర్టు అడ్వకేట్‌ను ఫోన్‌లో సంప్రదించి అతని సలహ మేరకు ఫిర్యాదు చేయ డానికి డీసీపీ కార్యాలయానికి వచ్చానన్నారు. అంతేకాకుండా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెద్ద భూకుంభకోణం జరుగుతుందని, ఇంఛార్జ్ సబ్‌రిజిస్ట్రార్ ముజీబ్, ఎస్‌హెచ్‌ఓ గంగాధర్, ఎమ్మార్వో నాగమణి, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ నాగమణి ఈ నలుగురు అధికారులు కుమ్మక్కై నియోజకవర్గంలోని భూములకు నకిలీ పత్రాలు తయారు చేసి ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఈ విధంగా భూములను లిటిగేషన్ చేసి భూయజమానులను భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలు వసూలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డాడు.

## పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి

**డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 44 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి**



నిరుద్యోగ అభ్యర్థులను అరెస్టు చేసిన పోలీసులు

సైఫాబాద్, జులై 18 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ గారు అసెంబ్లీలో ఇచ్చిన హామీ ఏమైంది ?, డిఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు ఎప్పుడు ?, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నిరుద్యోగులు మంగళవారం సైఫాబాద్‌లోని రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర నిరుద్యోగ జెఏసి ఛైర్మన్ నీల వెంకటేష్, బిఇడి, డిఇది టీచర్స్ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడిలో కార్యక్రమంలో పాల్గొన్న నిరుద్యోగులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీ వ్రంగా అంతరాయం ఏర్పడటంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. అంతకు ముందు నీల వెంకటేష్, రామ్మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 44 వేల పోస్టులను భర్తీ చేయకుండా ఇటు నిరుద్యోగులు, అటు విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆరోపించారు. గత 7 సంవత్సరాల నుంచి ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని, దీంతో పాఠశాలలో టీచర్స్ లేక స్కూల్‌లోని ఖాళీ కుర్చీలు వెక్కిరిస్తున్నాయని, గంట కొట్టె సిబ్బంది కూడా కరువైనారని, ప్రభుత ్వం పూర్తిగా విద్యా విధానాన్ని నిర్లక్ష్యం చేస్తున ్నదని, ప్రైవేటు, కార్పోరేటే విద్యా సంస్థల కొమ్ముకాస్తున్నదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మల్లేష్‌యాదవ్, భాస్కర్‌ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
GHMC

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిట్ నం.22/EE-6/CRZ/GHMC/2023-24, తేది: 18.07.2023, పని స్వభావం: మొహర్రం పనులు, అంచనా ధర (రూ.లక్షలలో): 102.95, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 19.07.2023 ఉ.11.00 గం. వద్ద, బిడ్స్ స్వీకరణకు చివరి తేది: 20.07.2023 ఉ.11.00 గం. వద్ద. అధికారి పేరు, చిరునామా, సెల్ నం: శ్రీ ఎమ్. పీరసింగ్, EE, Div-6, CRZ, GHMC, హైదరాబాద్, ఫోన్ నం: 915-4960551. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. గమనిక: టెండర్ ప్రకటన యొక్క తేదీ తర్వాత 1% ఐయానా పొందవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నం-6, చార్మినార్ జోన్, GHMC

DIPR.No.4373-PP/CL/Advt/1/2023-24, తేది: 18.07.2023



**IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE, R.R.DIST AT L.B.NAGAR**
**O.S.NO.455 OF 2023**

Between :
Challa Laxma Reddy and others
...Plaintiffs
AND
1. The Tahsildar, Saroornagar Mandal,
2. All Concerned
...Defendants
To,
All Concerned
...Defendant No.2

**NOTICE**

That the Plaintiffs have filed the above said suit for Declaration of Plaintiffs as Legal Heirs of deceased late Munuganolu Vijaya Kumari died on **19-06-2023** and the said matter is posted on **03.08.2023.** If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on the said date at **10.30 a.m.** either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

// By Order of the Hon'ble Court//

**Y. CHANDRA REDDY**
**K.GAL REDDY**
Advocates
#12-149, Flat No.G-6, Singhal Arcade, Radhakrishna Colony, Peerzadiguda, Medipally Mandal, Medchal District- 500 098
**Cell: 7337581147, 9848781078**



**PUBLIC NOTICE**

The General Public is hereby informed that myself **Sri S. SRINIVASA RAJU** S/o. S. MAHAVEER, resident of Hakimpet, Secundrabad-500014, as purchased the Semi Finished Flat No.219, Second Floor of Janapriya Nivas, Adm.695 sq.ft of plinth area (including common area) together with 43 sq.yds or 35.94 sq.mts, proportionate undivided share of land out of Ac.0.32 gts or 0.3232 hectares, in Sy.No.4, situated at Nacharam Village, Uppal Mandal, Kapra Municipality, R.R.District, under SRO Uppal, from its original owner M/s. Sujatha Constructions, its MD G. Raman Mohan S/o. G. Seshagiri Rao, R/o. Hyderabad vide Sale Deed No.5671/98, Dt. 31st July, 1998.

That my client lost/misplaced the document of the said property while travelling and it is not traced out in spite of my best efforts and it is lost beyond recovery.

All are requesting if any person found the same and inform to the undersigned the office address mentioned herein below within (seven) days from today, failing which it shall be presented and it shall be deemed that the claimants has/have relinquished such claim and/or waived his/her/their rights to exercise such claim and such claim shall not be binding on myself shall proceed with the transaction.

**Sd/- SARIPALLE SRINIVASA RAJU**
**S/o. Mahaveer,**
Flat No.219, Second Floor of Janapriya Nivas, Nacharam, Medchal-Malkajgiri Dist.
**Mobile No.7416606607**

## సైబాబాద్‌లో వైభవంగా మహంకాళి అమ్మవారి ఘటాల సామూహిక ఊరేగింపు



పోతరాజులతో శ్రద్దాబాద్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు దేవతల వేషధారణల్లో చిన్నారులు

**సైదాబాద్, జూలై 18 ప్రభాతవార్త:** తెలంగాణా సంస్కృతిని చాటిచెప్పే రీతిలో సైదాబాద్‌లో అమ మ్మవారిఘటాల సామూహిక ఊరేగింపు వైభవంగా జరిగింది. జానపద, భక్తిగేయాల హోరులో డప్పు వాయిద్యాలు, యువకుల నృత్యాలు, కళా ప్రధర్శనలు, పోతరాజుల విన్యాసాలు, విచిత్ర వేషధారణల మధ్య ఊరే గింపును ఘనంగా నిర్వహించారు. శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న మహంకాళి జాతర ఉత్సవాలు 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘటాల ఊరేగింపు గావు పెట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మలక్‌పేట ఎసిపి కార్యాలయం చౌరస్తా నుంచి ప్రారంభమైన ఊరేగింపు సైదాబాద్ పుర వీదుల గుండా దోబిఘాట్‌కు చేరుకు ని గావుపేట్టే కార్యక్రమ నిర్వాహణతో ముగిసింది ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ ఛైర్మన్, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, అధ్యక్షుడు కె.మల్లేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కదారి రాంకుమార్, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ చందర్జీ, ఉపాధ్యక్షులు సహదేవ్ యాదవ్, సంగోధి పరమేష్ కుమార్, కోశాధికారి గోళికార్ పూర్ణచ ందర్, సంయుక్త కార్యదర్శులు దినేష్, వినయ్, కె.సుభాష్, వినేష్, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎల్.సాయిబాబ, అరవింద్, సంపత్, సాంస్కృతిక కార్యదర్శులు కోళ్ల గోపి, ఆశిష్, గోళికార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మత్‌నగర్‌లో సిసి రోడ్డు పనులు : బన్నాల గీత

**ఉప్పల్, జూలై 18 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ అజ్మత్‌నగర్ కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నా రు. అబద్దపు వాగ్దానాలు నమ్మ వద్దని సూచించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, నారాయణ రెడ్డి, కార్యదర్శి కె.జగన్, మహేందర్,యాదగిరి, షఫీ, గౌస్, అతిశేష్‌రాథోడ్, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న డి వార్మింగ్ డే కార్యక్రమం

**ఎల్.బి.నగర్, జూలై 18 ప్రభాతవార్త :** ఈనెల 20వ తేదీన డి వార్మింగ్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంప్ చైర్మన్ డాక్టర్ బి. విజయరంగా తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లావైద్యాధికారి డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో ఇంద్రధనస్సు, పొగాకు, డి అడిక్షన్ గురించి వివిధ ప్రభుత్వ శాఖలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి వార్మింగ్ డే సందర్భంగా 1నుండి 19సంవత్సరాలు నిండిన వారికి 400ఏంఎల్ ఆల్బెండజోల్ పాఠశాలలు, అంగన్వాడీకేంద్రాలు, ప్రైవేటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తప్పనిసరిగా వైద్య, టీచర్ల సమక్షంలో సింగల్ డోస్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కింగ్ కోఠి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కళ, జిల్లా విద్యాశాఖ, మైనారిటీ వెల్ఫేర్, మెడికల్ ఆఫీసర్లు, లయన్స్‌క్లబ్ ప్రతినిధి కొట్టం జంగయ్యాయాదవ్, విభాభారతి, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.


## నాగోల్ గ్రామంలో 23న బోనాల ఉత్సవాలు

**ఎల్.బి.నగర్, జూలై 18 ప్రభాతవార్త :** నాగోల్ గ్రామంలో శ్రీ మహంకాళి, పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, కట్ట మైసమ్మ, ముత్యాలమ్మ, ఈదమ్మ ఇతర గ్రామదేవతల దేవాలయాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయా దేవాలయాలకమిటీ ప్రతినిధులు తెలిపారు. నాగోల్ బోనాల జాతరకు సంబంధించిన తేదీలను ఖరారు చేసి గ్రామపెద్దలు కరపత్రాలను ఆవిష్కరించారు. 20వ తేదీన శ్రీకంఠమహేశ్వరస్వామి బోనాలు, 23వ తేదీన శ్రీ మహంకాళి, పోచమ్మ, రేణుకఎల్లమ్మ, కట్ట మైసమ్మ, ముత్యాలమ్మ, ఈదమ్మ ఇతర గ్రామదేవతల బోనాల ఉత్సవాలు, 24వ తేదీన సాయంత్రం ఫలహారం బండి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ప్రకటించింది. ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం ఆవిష్కరించారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు : ఈటెల రాజేందర్



పూజలు నిర్వహిస్తున్న ఈటెల, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు



అమ్మవారి ఘటాలను ఊరేగిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**మలక్‌పేట, జూలై 19 ప్రభాతవార్త :** బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని సాయినగర్ శ్రీ పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో ఆయన పాల్గొని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, మధుసూదన్‌రెడ్డి దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు విచ్చేసిన కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఈటెలకు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బండి అనిల్‌కుమార్‌ముదిరాజ్, అమిత్‌కుమార్, నందు, రవీందర్‌రెడ్డి, రాజేష్, వినాయకన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మలక్‌పేటలో..** మలక్‌పేటలో అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీ పోచమ్మ ఆలయ అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమం మేళతాళాలు, పోతరాజుల విన్యాసాల మధ్య ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పిటి శంకర్‌ముదిరాజ్, కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, తులసి సురేష్‌కుమార్, ముప్పిడి శ్రీనివాస్, నాయకులు చౌకి రవికుమార్, నరేందర్‌ముదిరాజ్, చౌకి రాజు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్ రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణలు చెప్పాలి : యెల్మేటి అమరేందర్‌రెడ్డి



దిష్టిబొమ్మ దహనం చేసి కెటిఆర్ తీరును ఖండిస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** భారత్ జోడో యాత్ర ద్వారా యావత్ దేశప్రజల అభిమానాన్ని సంపాదించిన రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ మంత్రి కెటిఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీని హేళన చేసే విధంగా కెటిఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీలో అమరేందర్‌రెడ్డి పలువురు మైనారిటీ నేతలతో కలిసి మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌ను విమర్శించే అర్హత కెటిఆర్‌కు లేదని తెలిపారు. దేశం కోసం జీవితాలను పణంగా పెట్టిన ఇందిరా గాంధీ కుటుంబాన్ని విమర్శిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ బామ్, రియాజ్, సయ్యద్ అఫ్జల్, హుస్సేన్ యామాని, అబూబిన్ అలీ, శంకర్, మల్లేష్ బాబు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

**సరూర్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** తెలంగాణను ఇచ్చిన కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీని హేళన చేయడం కెటిఆర్‌కు తగదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి హితవు పలికారు. కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బడంగ్‌పేట్ చౌరస్తాలో పారిజాత ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రైతాంగం కష్టం తెలిసిన పార్టీ కాంగ్రెస్ అనీ అటువంటి కాంగ్రెస్ రైతాం గానికి ఉచిత విద్యుత్ ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ కుటుంబానికి రుణపడాల్సి పోయి విమర్శలు చేయడం సమంజసం కాదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి,పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్ రెడ్డి, బండారి మనోహర్, సుభాన్‌యాదవ్, అమృతానాయుడు, శ్రీరాంరెడ్డి, బాల్‌నింగని జంగయ్య, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, గుర్రం లక్ష్మారెడ్డి, అశోక్, ఇక్కె శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ ఏర్పాటుతో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం : కౌన్సిలర్ రాజేందర్



పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ రాజేందర్, డీఈఈ

**హయత్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** వార్డు పరిధిలోని వ్యవసాయ భూములు, ప్లాట్లలోకి వచ్చి చేరుతున్న మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, 6వ వార్డు కౌన్సిలర్ పసుల రాజేందర్ అన్నారు. మునుగనూర్ గ్రామంతో పాటు జీహెచ్ఎంసీ పరిధి హయత్‌నగర్ డివిజన్ కాలనీల నుంచి ట్రంక్‌లైన్ ద్వారా వచ్చిన మురుగునీరు పెద్దఅంబర్‌పేట గ్రామ 6వ వార్డులో ప్లాట్లు, వ్యవసాయ భూములలో చేరుతోందని తెలిపారు. దీని కారణంగా దుర్గంధం, దోమలు ఎక్కువై పోతున్నాయన్నారు. కనీసం అటుగా నడవలేని దుస్థితి నెలకొందని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం 20లక్షల రూపాయల నిధులను కేటాయించి అరకిలోమీటరు దూరం వరకు పైప్‌లైన్ వేస్తున్నామని వివరించారు. పనులు దాదాపుగా పూర్తయ్యాయని, త్వరలోనే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందన్నారు.

## పోలీసుల వైఫల్యం వల్లే క్షీణిస్తున్న శాంతి భద్రతలు : అందెల శ్రీరాములు



అర్ధరాత్రి ఆసుపత్రిలో మృతుని తల్లిదండ్రులను పరామర్శిస్తున్న అందెల

**సరూర్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం రాత్రి దారుణ హత్యకు గురైన సాయివర ప్రసాద్ కుటుంబాన్ని ఆదుకోవాలని నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. కత్తిపోట్లఘటన విషయం తెలియగానే అందెల శ్రీరాములు యాదవ్ సోమవారం అర్ధరాత్రి బాధిత యువకుడు చికిత్స పొందుతున్న ఒవైసీ ఆసుపత్రి వద్దకు వెళ్ళి అక్కడ సాయివరప్రసాద్ తల్లిదండ్రులను పరామర్శించారు. కొద్ది సేపటికే యువకుడు మృతి చెందాడని తెలుసుకున్న అందెల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసుల వైఫల్యం వల్లే మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని అందుకు వరుస గొడవల సంఘటనలే నిదర్శనమని అన్నారు. కత్తులతో యువకులు పేట్రేగిపోతున్నా పోలీసు శాఖ పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. హత్యకు గురైన యువకుని కుటుంబం పేదది అయినందున ప్రభుత్వం వారికి రూ. 50 లక్షల ఆర్థిక సాయం అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు. అదే విధంగా మంత్రి సబితారెడ్డి డబుల్ బెడ్ రూం ఇంటిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

## భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫలహార బండి ఊరేగింపు

**నేరెడ్‌మెట్, జూలై 18 ప్రభాతవార్త:** వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డి.సి.సి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో అమ్మవార్ల బోనాలు ప్రశాంతమైన వాతావరణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నేరెడ్‌మెట్ నుండి మొదలైన పలహారం బండి ఊరేగింపు ఆనంద్‌బాగ్ మీదుగా మల్కాజిగిరి వరకు సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తి రామ్‌చందర్, సాయిరాం, వంశీ, జి.కె సాయి, గణేష్ వర్మ, భరత్, చారి, పవణ్, సంతోష్ రెడ్డి, సూర్య ప్రకాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సబిత

**ఎల్.బి.నగర్,జూలై 18 ప్రభాతవార్త :** వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి సూచించారు. వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని రైతులు, ప్రజలు అందరు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కోరారు. రైతులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్, విద్యుత్‌వైర్లు ముట్టుకోవద్దని, చిన్నపిల్లలు సరదాగా అట ఆడడానికి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. చెరువులలో చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు జారిపడి పోయే అవకాశం ఉంటుందని, హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల వద్ద రైతులు నిలుచోవద్దని, ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కూడా అవసరమైన సహాయక చర్యలు చేపడుతుందన్నారు.

## కలుషిత నీటి సరఫరా అరికట్టేందుకు అధునాతన యంత్రం

### ఉప్పల్‌లో ప్రవేశపెట్టిన జలమండలి అధికారులు



కలుషిత నీటి సరఫరా అరికట్టేందుకు రూపొందించిన కొత్త యంత్రాన్ని పరిశీలిస్తున్న జిఎం సంతోష్‌కుమార్ ఇతర అధికారులు

**ఉప్పల్,జూలై 18 ప్రభాతవార్త :** నగరంలో కలుషిత నీటి సరఫరా అరికట్టేందుకు జలమండలి అధికారులు ప్రత్యేక యంత్రాన్ని ప్రవేశపెట్టారు. ఈ మేరకు ఉప్పల్‌లో జలమండలి జిఎం సంతోష్‌కుమార్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ తదితరులు కలుషిత నీటి సరఫరా జరుగుతున్న ఉప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీలో కొత్తగా ప్రవేశపెట్టిన యంత్రంతో కలుషిత నీటి సరఫరా గుర్తించి అప్పటికప్పుడు పరిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిఎం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ గతంలో కలుషిత నీటి సరఫరా జరిగే ప్రాంతాలను గుర్తించేందుకు సిసి రోడ్డు చాలా చోట్ల తవ్వాల్సి వచ్చేందని, కొత్త యంత్రంలో ఎక్కడ కలుషిత నీరు వస్తుందో అక్కడే గుర్తించి లీకేజీలు అరికట్టవచ్చని తెలిపారు. కలుషిత నీటిపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కొత్త యంత్రం సహాయంతో ఇక నుంచి లీకేజీలు అరికడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జలమండలి అధికారులు పాల్గొన్నారు.

## వాస్తు కాలనీలో ఘనంగా ఘటాల ఊరేగింపు



బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూలై 18 ప్రభాతవార్త :** ఆర్కేపురం డివిజన్ వాస్తుకాలనీలోని శ్రీ మల్ల మైసమ్మ తల్లి దేవాలయంలోని ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, గట్ల రవీంద్ర హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్యాణ్‌యాదవ్, సురేష్, మచుకురి రాజు, భవానీ, రవి, ప్రసాద్, మల్లేష్, చరణ్, లక్కీ, సాయితేజ, దినేష్, శివ, గణపతి, రాజు, నవీన్, పవన్, నాగ, విశక్, మహేందర్, పవన్ సోమేశ్, సునీల్, చందు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనప్రియకాలనీలో పలహారం బండి ఊరేగింపు

**ఎల్.బి.నగర్, జూలై 18 ప్రభాతవార్త :** కొత్తపేట డివిజన్ జనప్రియకాలనీలో బోనాల ఉత్సవాల సందర్భంగా అశ్విన్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తదితరులు

**వనస్థలిపురం, జూలై 19 ప్రభాతవార్త :** వనస్థలిపురం ఫేజ్-1లోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి మహా సహస్ర ఘట్టాభిషేకం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యం.ఎస్.కుమార్, కమిటీ సభ్యులు దిలీప్‌రాజన్, నరేందర్, పురుషోత్తం, వెంకటేష్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమించబడిన సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సామ మహేశ్వర్‌రెడ్డి, చైతన్య, సూర్య, నర్సింహ్మా తదితరులు (ప్రభాతవార్త, వనస్థలిపురం)

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జడ్‌సికి కార్పొరేటర్ విజ్ఞప్తి



జోనల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న శ్రీవాణిఅంజన్‌కుమార్

**ఎల్.బి.నగర్, జూలై 18 ప్రభాతవార్త :** డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కలిసి సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో మంజూరు అయినా అభివృద్ధి పనులను వెంటనే పూర్తి అయ్యే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. కాలనీలలో కొత్త రోడ్డు పనులు, భగత్‌సింగ్‌నగర్‌లో మహిళాభవన్, కమ్యూనిటీ హాల్, చౌడి భవనం మరమ్మత్తులు, శంకర్‌నగర్ మహిళా భవన్, లక్ష్మీనగర్ కమ్యూనిటీ హాల్, ఎస్బిఐ కాలనీ పార్క్, ప్రహరీగోడలు, ఫుట్‌పాత్, నాలా మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. విషజ్వరాలు, వీధికుక్కలు, అగ్ని ప్రమాదాలు పట్ల సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

**హయత్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ మండిపడ్డారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కార్మికులు మంగళవారం హయత్ నగర్‌లో జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులు హక్కుల కోసం పోరాటం చేస్తుంటే పంచాయతీ సర్పంచులు వారిని తొలగించి కొత్తవారిని నియమించుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, కొంతమంది ప్రజా ప్రతినిధులు కార్మికులను దుర్భషలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులాగా తయారయ్యిందన్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు భయపడి దినదిన గండంలా పనిచేయాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆలంపల్లి మహేష్, కనకయ్య, గుండెశివ, శంకరయ్య పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కెటిఆర్‌ది కాదు: చల్లా నర్సింహారెడ్డి



కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, జూలై 18 ప్రభాతవార్త:** దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబంనుండి రాజకీయాల్లోకి వచ్చిన రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి తెలంగాణను దోచుకుంటున్న కుటుంబానికి చెందిన కెటిఆర్‌దికాదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఎద్దేవా చేశారు. ఎఐసిసి అగ్ర నేత రాహుల్‌గాంధీపై మంత్రి కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం డిసిసి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మంద మల్లమ్మ చౌరస్తాలో కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ వల్లే నేడు కెసిఆర్ కుటుంబం పదవులను అనుభవిస్తున్నదని అన్నారు. పదవీ అహంకారంతో కెటిఆర్ రాహుల్‌గాంధీని హేళన చేసి మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రధానులుగా పని చేసిన జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వారికి ఉందనీ అట్టి కుటుంబానికి చెందిన రాహుల్ భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజల మన్ననలను చూరగొన్నారన్నారు. అమెరికాలో పని చేసుకుంటూ తెలంగాణకువచ్చి పదవులు అనుభవిస్తున్న కెటిఆర్ రాహుల్‌ను విమర్శిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు బాబు, కందాడి శ్రీరాంరెడ్డి, చల్లా బాల్‌రెడ్డి, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కీసర యాదిరెడ్డి, పుట్టగళ్ళ జగన్, ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి, దాసరి యాదయ్య, ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఖిలామైసమ్మ ఆలయంలో బోనాలు

**ఎల్.బి.నగర్, జూలై 18 ప్రభాతవార్త :** ఆర్కేపురం డివిజన్లోని ఖిలామైసమ్మ దేవాలయం బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డివిజన్ పరిధిలో అషాడ మాస బోనాల పండుగ సందర్భంగా అతి ప్రాచీన దేవాలయమైన శ్రీఖిల్లామైసమ్మ అమ్మ వారిని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్, మహేష్, శ్రావణ్, టైగర్ శివ, విజయ్, నగేష్, అనిల్, రాజు, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు డోరు తగిలి వాహనదారుడు మృతి



మృతుడు సురేష్ (ఫైల్ ఫోటో)

**కుషాయిగూడ, జూలై 19 ప్రభాతవార్త :** కారు డోరు తగిలి ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైనిక్పురిలో నివాసముండే సురేష్ (57) రిపేర్‌కోసం ఈసీఐఎల్ చౌరస్తాకు వచ్చి వెళ్తుండగా అక్కడే ఆగి ఉన్న కారు డ్రైవర్ జగదీష్ కారు డోరును తీయడంతో ద్విచక్ర వాహనానికి తగిలి కింద పడడంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావం అవుతుండగా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.